

వింగ్ టెక్ పరిశ్రమ
కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి వినతి పత్రం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: రేణిగుంట సమీపంలోని వింగ్ టెక్ పరిశ్రమకు చెందిన 205 కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు విజ్ఞప్తి చేశారు. వింగ్ టెక్ పరిశ్రమ యాజమాన్యం మోసపూరితంగా ప్రవర్తించిందని, లక్స్ షేర్ పరిశ్రమకు అమ్మకానికి పెట్టి సంబంధిత సమస్యలు పరిష్కరించకుండానే 200 కోట్ల రూపాయల పైగా బకాయిలు పెట్టి కుట్రపూరితంగా వ్యవహరించిందని దీంతో కొనుగోలు చేసిన లక్స్ షేర్ కంపెనీ పరిశ్రమను తీసుకోవటానికి ముందుకు రాలేదని కలెక్టర్‌కు వివరించారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ 205 కుటుంబాలను వీధుల పాలుచేస్తున్న ప్రవర్తించారని వింగ్ టెక్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని. లక్స్ షేర్ కంపెనీ ద్వారా పరిశ్రమను పునరుద్ధరణ చేపట్టాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్య తన దృష్టిలో ఉన్నదని కార్మికులకు నష్టం కలగని రీతిలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఐ ఎంఎల్ నాయకులు ఆర్. హరికృష్ణ,రాధాకృష్ణ, సిఐటియు నాయకులు ఎస్. జయచంద్ర, కే వేణుగోపాల్, సాయిలక్ష్మి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ క్వారీలు రద్దు చేయాలి

- సిపిఎం, సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా
- తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం, కృష్ణ సముద్రం సమీపంలో ఉన్న క్వారీలను తక్షణమే రద్దు చేయాలని గ్రామ స్తులు మంగళవారం పుత్తూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. గ్రామస్తుల ధర్నాకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సిపిఎం, సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ కృష్ణ సముద్రం గ్రామానికి అతి సమీపంలో గ్రానైట్ కంకర క్వారీలకు అనుమతుల్విడం దారుణమన్నారు. పక్కనే పాఠశాల, చర్చి, పెద్ద దళితవాడ సుమారు నాలుగు వేల మంది ప్రజల నివాసం ఉన్న గ్రామం పక్కన ఇటు రెవెన్యూ అధికారులు, అటు మైనింగ్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి క్వారీలకు అనుమతిలిచ్చారని ఆరోపించారు. ఇదే విషయంపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. పూర్తిస్థాయిలో క్వారీ కార్యకలాపాలు చేపడితే దళితుల నివాస గృహాలపై బండరాళ్లు పడే ప్రమా దం ఉందని, అక్కడ జరిగే బాంబు బ్లాస్టింగ్‌లతో, గోడల్లో నెర్రెలు, భారీ పగుళ్లు ఏర్పడే పరిస్థితి వస్తుందని, గాలి, నీరు కలుషితమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రజలకు రోగాల బారిన పడతారని తెలిపారు. ఈ భూముల్లో జీవాలను మేపుకుంటూ ప్రజలు జీవిస్తున్నారని ఇదే ప్రాంతంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా అమలు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారన్నారు. ప్రజల నోట్లో మట్టి కొట్టి, పాలకవర్గాలు బయట ప్రాంతాల వారికి అక్రమం గా అనుమతులిచ్చి ఇక్కడి ప్రజల సంపదను దోచుకుంటున్నా రన్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు తక్షణమే క్వారీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని, క్వారీ యాజమానులను ఆ ప్రాంతంలోఅడుగుపెట్టకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి మండల కార్యదర్శి మహేష్, సిపిఎం పుత్తూరు ప్రాంతీయ కార్యదర్శి వెంకటేష్‌లు మాట్లాడుతూ గ్రామస్తులు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా క్వారీలకు అనుమతులిచ్చారన్నారు. గ్రామపంచాయతీ సర్పంచి క్వారీ వద్దని తీర్మానించినప్పటికీ అధికారులు ఎలా అనుమతులు మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఈశ్వరపురం వద్ద క్వారీలో బాంబు పేలి ఒకరికి తీవ్ర గాయాలైన పరిస్థితిని గుర్తు చేశారు. తహశీల్దార్ జె సి వెంకటేష్‌కు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన తహశీల్దార్ ఆ ప్రాంతాలను సందర్శించి, పై అధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. దీంతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విజయ్, తంగరాజు, సందీప్, సుబ్రమణ్యం పిళ్లై, గ్రామ సర్పంచ్ కమలమ్మ, గ్రామ పెద్దలు రవిబాబు, జోకర్, సురేష్ బాబు, బీటా, మాజీ సర్పంచ్ బాబు, అనిల్, ఆకాష్, గోపాల్, ప్రవీణ్ కుమార్, మహేష్, ప్రశాంత్, అనిత గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

కూడలి సుందరీకరణ పూర్తి చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరంలోని లక్ష్మీపురం కూడలి వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులు ఆకర్షణీయంగా, త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో డిప్యూటీ మేయర్ల వినతి మేరకు మంగళవారం తొండమాన్ చక్రవర్తి, హీరో హోండా షో రూమ్ పక్కన గల మాస్టర్ ప్లాన్ రోడ్లు, పద్మావతి పురం, లక్ష్మీపురం కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లక్ష్మీపురం కూడలిని ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. ఆ పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టారన్నారు. తొండమాన్ చక్రవర్తి, హీరో హోండా షో రూమ్ పక్కన గల మాస్టర్ ప్లాన్ రోడ్లను తిరుచానూరు బైపాస్ రోడ్డులో కలిసేలా చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని డిప్యూటీ మేయర్లు, పద్మావతి పురం పంచాయతీ వారు కోరారని తెలిపారు. ఆ మేరకు ఈ రెండు మాస్టర్ ప్లాన్ రోడ్లు పరిశీలించామన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, లలిత, శిల్ప, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, పద్మావతి పురం సర్పంచ్ రాజేంద్ర, గణపతి నాయుడు తదితరులు ఉన్నారు.

వెలుగు కార్యక్రమాల సమీక్ష సెర్ఫ్ సీఈవో సమీక్ష

- మహిళల జీవనోపాదుల పెంపుకు కృషి : వాకాటి కరుణ

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న వాకాటి కరుణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లాలో వెలుగు సంస్థ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ, సెర్ఫ్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ వాకాటి కరుణ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో సమావేశ మందిరంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు, ఏపీడి ప్రభావతి, జిల్లాలోని డిపిఎంలు, ఏపీఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలలోని సంఘం సభ్యురాలు పొదుపులు, తీసుకున్న ఋణాలు, వారు చెల్లించిన ఋణాలు, మిగిలిన వాయిదాలు తదితర సమాచారాలను" మన డబ్బులు మన లెక్కల" మొబైల్ యాప్ ద్వారా ప్రతి సంఘం సభ్యురాలు ప్రతినెలా తెలుసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. సంఘం సభ్యురాలుకు కావలసిన ఋణాలు, ఋణ వినియోగం వంటి వివరాలను ముందుగా వారి నుండి తెలుసుకొని ప్రతి మహిళా సంఘం సభ్యురాలికి ఏ అవసరానికి ఏ నెలలో ఏ రకమైన ఋణాలు కావాలన్నది తెలుసుకొని మహిళల జీవనోపాదుల పెంపు ప్రణాళిక రూపొందించి 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. సంఘం సభ్యురాలని లక్షాధికారి, మిలినియర్గా చేసే లక్ష్యంతో సంఘం సభ్యులను మహిళా వ్యాపారవేత్తలుగా రూపుదిద్దడానికి పిఎమ్ఎఫ్ ఎమ్ఈ, పిఎంఈజిపి, ముద్ర, ఉన్నతి, బ్యాంకు ఋణాలు మంజూరు చేయించి వారికి సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచే శిక్షణ ఇచ్చి ఆదాయాన్ని గడించేలా తర్ఫీదు ఇస్తామన్నారు. వారు ఒక వ్యక్తికి లేదా అంతకంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో వెలుగు సంస్థ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క తిరుపతి జిల్లాలోని సెర్ప్ వార్షిక ఋణ ప్రణాళిక ద్వారా సుమారు రూ.3200 కోట్ల రూపాయలకు పైగా మహిళా సంఘం సభ్యులు వివిధ ఋణాలు తీసుకుంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయం, పశు సంవర్ధక, ఉద్యానవన, పరిశ్రమలు, చేనేత, హ్యాండీక్రాఫ్ట్ వంటి శాఖల అనుసంధానంతో బ్యాంకుల సహకారంతో జీవనోపాదుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని డిఆర్డిఏ పిడి శోభన్ బాబుకు సూచించారు. మండలాల వారీగా బ్యాంకు మేనేజర్లు, అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులు, సెర్ప్ సిబ్బందితో కన్వర్జెన్సీ సమావేశాలు నిర్వహించి, మహిళ సంఘ సభ్యుల జీవనోపాదుల పెంపునకు ఇంటర్ప్రినర్స్ ను ప్రోత్సహించేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్ష కార్యక్రమంలో వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ అతి పెద్ద టీవీ స్క్రీన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఇండ్‌కల్ టెక్నాలజీస్‌కి చెందిన స్వదేశీ సాంకేతిక బ్రాండ్ వాబుల్ డిస్‌ప్లేస్, మాక్సిమస్ సిరీస్ 116.5-అంగుళాల గూగుల్ టీవీ 5.0 ను ప్రారంభించినట్లు మంగళవారం ప్రకటించింది. ఇప్పటి వరకు భారతదేశంలో వినియోగదారులకు లభించిన అతిపెద్ద టెలివిజన్‌గా ఇది కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. ఈ సాంకేతిక అద్భుతం ఇతర బ్రాండ్ల కంటే (వాస్తవంగా) ముందుంది మరియు డిస్‌ప్లే టెక్నాలజీల రంగంలో వాబుల్ డిస్‌ప్లేస్ పరిశోధన, ఆవిష్కరణలలో తన పట్టుని ప్రదర్శిస్తుంది. అంతర్జాతీయ బ్రాండ్‌లు పూర్తిగా ఆధిపత్యం చలాయిస్తున్న విభాగంలో ఒక భారతీయ కంపెనీకి ఇది ఒక ప్రత్యేకమైన ఘనత భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్‌కు నేడొక చారిత్రాత్మక క్షణం" అని ఇండ్‌కల్ టెక్నాలజీస్ ఆనంద్ దూబే అన్నారు. ఆయన తన మాటలు కొనసాగిస్తూ "మాగ్జిమస్ సిరీస్ 116.5-ఇంచ్‌ల టీవీ భారతదేశంలో అతిపెద్ద టీవీ మాత్రమే కాదు - ఇది నిర్ణీత ప్రమాణాలను సవాలు చేయడం మరియు భారతీయ వినియోగదారుల కోసం విజువల్, ఆడియో డెప్త్‌నెస్ యొక్క ప్రమాణాలను విపరీతంగా మెరుగుపరచడం అనే మా దార్శనికతకు నిదర్శనం. మేము కేవలం ఒక ఉత్పత్తిని ప్రారంభించడమే కాదు, ప్రపంచంలోని అత్యంత అధునాతన సినిమా అనుభవాలకు పోటీగా ఉండే మంత్రముగ్ధులను చేసే గృహ వినోదానికి కొత్త శకాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు.

తుడాలో ఉద్యోగులకు
62 ఏళ్ల వయసు వర్తింపు లేదు

- కోర్టు తీర్పుతో అప్పీలుకు వెళ్ళనున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో 62 సంవత్సరాలు వయసు కలిగిన వారు కొనసాగే హక్కు లేదని, 60 సంవత్సరాల లోపు ఉన్నవారు ఉద్యోగ విరమణ చేయాల్సిందేనని హైకోర్టు మంగళవారం తీర్పులిచ్చింది. తుడాలో ఏడు మంది 60 సంవత్సరాలు ఉన్నవారు 62 కి కోర్ట్ స్టే ఆర్డర్ తీసుకొని కొనసాగుతున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో సూపర్డెంట్ ఇంజనీరుగా ఉన్న కృష్ణారెడ్డి, అలాగే డిప్యూటీ ఇంజనీర్ భాష, ప్లానింగ్ విభాగంలో సూర్యనారాయణమ్మ, మరో అధికారి 62 సంవత్సరాలు పైబడిన వారు కోర్టు స్టే ఆర్డర్ తీసుకువచ్చి కొనసాగుతున్నారు. వారితో పాటు మరో నలుగురు 62 సంవత్సరాలు పైబడిన వారు స్టే తెచ్చుకొని కొనసాగుతున్నారు. 62 ఏళ్లు ఉన్న ఉద్యోగులు మరోసారి కోర్టుకు వెళ్లి అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో కొత్త పోస్టులు మంజూరు కాకపోవడంతో 60 సంవత్సరాలున్నవారు కొనసాగుతున్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

- కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, పారిశుధ్యం పై హెల్త్ అధికారులు, పన్నుల వసూళ్ళ పై రెవెన్యూ అధికారులు, అక్రమ నిర్మాణాలు తదితరాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం కొంత వరకు మెరుగ్గా ఉన్నా, చెత్త కుప్పలు లేకుండా తొలగించాలన్నారు. అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు లేకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో అన్ని పనులను పరిశీలించాలన్నారు. ఎవరైనా వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డి. ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

హోమం ఆన్ లైన్ టికెట్లు వారం పాటు రద్దు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: అలిపిరిలోని శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ప్రాంతంలో అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు, తదితర కారణాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుండి 13వ తేదీ వరకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఆన్ లైన్ టికెట్లను టిటిడి రద్దు చేసింది.

బ్రహ్మోత్సవాలుకు తమిళనాడు నుంచి 300 సర్వీసులు

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుంచి 300 బస్సు సర్వీసులు నడిపేందుకు రెండు రాష్ట్రాల అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో మంగళవారం తమిళనాడు ఆర్టీసీ, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 24వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరిగే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి కట్ల బ్రహ్మోత్సవాలకు తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తిరుమలకు ఏపీఎస్ఆర్టీసీ నుంచి 150 బస్సు సర్వీసులు, తమిళనాడు ఆర్టీసీ నుంచి 150 బస్సు సర్వీసులు, మొత్తం 300 బస్సు సర్వీసులు నడిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

ట్యాక్సీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి ట్యాక్సీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డ్రైవర్లు తిరుపతి ఎమ్మెల్యే ఆరిణి శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. తిరుమల తిరుపతి టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో వందలాది టాక్సీ డ్రైవర్లు మంగళవారం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసుల నివాసానికి చేరుకొని గులాబీ పువ్వులతో నిరసన చేపట్టారు. టాక్సీ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్, జనసేన నాయకులు రాజేష్ యాదవ్ మాట్లాడుతూ, "టిటిడి అధికారులు కొన్ని వాహనాలకు నాట్ అలవ్ ప్రకటించడం అన్యాయం అని, ఈ నిర్ణయంతో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల కుటుంబాలను పోషించుకునే జీవనాధారం కోల్పోతున్నారని, సమస్య వెంటనే పరిష్కరించకపోతే డ్రైవర్లతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు టాక్సీ డ్రైవర్ల సమస్యపై త్వరగా స్పందించి టిటిడి అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టాక్సీ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, శేఖర్, దుర్గా, శరవణ, ఎ.కె.యాదవ్, టాక్సీ, జీపు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎస్వీయూ ఘనతను నిలుపుదాం

: ఇంచార్జీ విసి అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 71వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు మంగళవారం శ్రీనివాస ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. వర్సిటీ అధికారులు ప్రాంగణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డి, మహాత్మా గాంధీ, మొదటి విసి ఆచార్య గోవిందరాజులు, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పాటు వెనక గల ఎంతోమంది మహనీయుల కలల్ని నెరవేర్చడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆచార్య అప్పారావు పేర్కొన్నారు. సాయంత్రం వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు శ్రీనివాస ఆడిటోరియంలో ఆరంభమైనాయి. ఈ సందర్భంగా ఇంచార్జి వీసీ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ ఎస్వీయూ వరల్డ్, ఆసియా ర్యాంకింగ్స్లో రాష్ట్రంలో ప్రప్రథమ స్థానం పొందిందన్నారు. క్వాంటం టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల మంచి స్థితిలో ఉంటూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి సాయం చేస్తున్నారని, సీఎం చంద్రబాబు కూడా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఎందరో మహనీయులు ఎంతో ఉన్నత లక్ష్యంతో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీని స్థాపించారని తెలిపారు. ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఎస్వీయూ ఎంతో కృషి చేసిందని తెలిపారు. బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఎంతో ప్రగతిని సాధించిందని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపును సంతరించుకుందని అన్నారు. వర్సిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టిన క్రీడా సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగి విజయ్ కుమార్ మిమిక్రీతో అందరినీ అలరించారు. మరో ఉద్యోగి అన్నమయ్య వేషధారణతో ఆహుతులను ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఇండియా స్కిల్స్ కాంపిటేషన్
2025 పోస్టర్ల ఆవిష్కరణ

అంతర్జాతీయ వేదికపై నైపుణ్యాన్ని చాటాలి: జిల్లా కలెక్టర్

స్కిల్ ఇండియా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అంతర్జాతీయ వేదికపై తమ నైపుణ్యాలను చాటుకోవాలని ఎదురుచూస్తున్న యువతకు ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 2025 చక్కటి అవకాశాన్ని కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతిభావంతులు నైపుణ్యం కలిగిన యువత ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఏపీఎస్ఎస్డిసి జిల్లా అధికారి లోకనాథం, ఇతర టెక్నికల్ అధికారులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇండియా స్కిల్స్ 2025 పోటీకి నమోదు చేసుకోవడానికి అధికారిక స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ పోర్టల్ ను సందర్శించి ఈనెల 30వ తేదీ లోపు ఈ కేవైసీ ధ్రువీకరణతో ఔత్సాహిక నైపుణ్యం కలిగిన యువత తమ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని కోరారు. 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన భారతీయ పౌరులకు ఇది మంచి అవకాశం అన్నారు. 2026 వరల్డ్ స్కిల్ కాంపిటీషన్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడానికి ప్రతిభావంతులైన యువతను గుర్తించి, వారిని పెంపొందిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి గణేష్, నాన్ టెక్నికల్ ఆఫీసర్ సునేష్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ దిలీప్ పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9966601867, 7207389948 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

తెలుగు భాష మీద పట్టు సాధించండి

: కొలుకలూరి ఇనాక్

ప్రజాశక్తి - క్యాంపస్ : తెలుగు భాష మీద పట్టు సాధించాలని మాజీ ఎస్వియు ఉపాధ్యక్షులు కొలుకలూరి ఇనాక్ పిలుపునిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతికి ప్రసిద్ధ రచయిత, విమర్శకులు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలుకలూరి ఇనాక్ విచ్చేశారు. విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఉపాధ్యక్షులు ఆచార్య వి.ఉమని, రిజిస్ట్రార్ ఆచార్య ఎరజనిని కలిసి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యయన శాఖలో శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి వారితో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారు పీజీ విద్యార్థులతో, పరిశోధక విద్యార్థులతో సంభాషిస్తూ, తెలుగు భాష మీద, సాహిత్యం మీద మక్కువ మరింత పెంచేలా ప్రోత్సహించారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో అభివృద్ధి చెందే మార్గాలను సూచిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా యువశ్రీ, డా లక్ష్మీప్రియ, డా.రేవతి, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు, బోధనేతల సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం : జిల్లా కలెక్టర్

- 4వ తేదీ జరిగే క్యాబినెట్లో పరిష్కారం కాకపోతే పోరాటం తప్పదు : అఖిల పక్షం

ప్రజాశక్తి తిరుపతి సిటీ, టౌన్: శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించమని అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బాధితులతో కలిసి తిరుపతి జిల్లా కలెక్టర్‌కు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కందారపు మురళి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, చిన్నం పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.హరికృష్ణ, పి.వెంకటరత్నం, ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు చిట్టిబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు మల్లంగుంట రవిచంద్రారెడ్డి బృందం వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు. వినతి పత్రం స్వీకరించిన తర్వాత అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై పూర్తిగా స్టడీచేసి, బాధితులకు న్యాయం చేయడం కోసం ఆగస్టు 24న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని, త్వరలో ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినట్లు ప్రతి పేదవాడికి రెండు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో, మూడు సెంట్లు గ్రామీణ ప్రాంతం ఇవ్వాలని కోరారు. రైతుల నుంచి లక్షలాది రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను, ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదని, వారికి రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని కోరారు. దాదాపు 70 సంవత్సరాలు పైగా నాన్చుతూ ఉన్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికి ఐదు సార్లు ముఖ్యమంత్రిని, మూడుసార్లు రెవిన్యూ శాఖ మంత్రి, ఈ జిల్లా ఇన్చార్జిని, ఎమ్మెల్యేలను అధికారులను కాళ్లు అరిగేలా బాధితులు తిరుగుతున్న, తాత్సారం చేయడం సరికాదన్నారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు. నాలుగవ తేదీ జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నం జరగలేదంటే, ఐదవ తేదీ నుండి రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాల ప్రకారం పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. నాలుగవ తేదీ క్యాబినెట్లో చర్చకి రాకపోతే, ఆరవ తేదీ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కరపత్రం నగరమంతా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిరసన దీక్షలు, 15, 16 తేదీల్లో రాజకీయ పార్టీల నాయకులు నిరవధిక నిరసన దీక్ష 48 గంటల పాటు చేయడం, అప్పటికీ పరిష్కారం కాకపోతే బాధితులతో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో భూములకు వెళ్లే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే వేణుగోపాల్, ఎస్ జయచంద్ర, పి సాయి లక్ష్మి, ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎన్ డి శ్రీనివాసులు, ఏ రాధాకృష్ణ, సిపిఐ నాయకులు కే రాధాకృష్ణ, జె విశ్వనాథం, బాధితులు రాధాకృష్ణ బత్తెన బాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా రాత్రి పగలు గస్తీ

- చట్ట వ్యతిరేక శక్తులపై గట్టి నిఘా : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : జిల్లా వ్యాప్తంగా రాత్రి పగలు గస్తీ ఏర్పాటు చేశామని, చట్ట వ్యతిరేక శక్తులపై నిఘా పెట్టామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజులలో సాధించిన ప్రగతిని వివరించారు. ప్రతిరోజు స్పెషల్ పార్టీ పోలీసులతో జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో గస్తీ తిరుగుతూ, రాత్రిపూట రోడ్లపై తిరుగుతున్న 1,260 మంది అనుమానిత వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. 785 మంది వేలిముద్రను తీసుకున్నామన్నారు. సుమారు గంజాయి 65.600 కేజీ స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. 791 మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై 1,209 కేసులను నమోదు చేశామన్నారు. 279 మంది వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని, రోడ్లు ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే 1,414 మంది చిరు వ్యాపారులపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసులను నమోదు చేసి కోర్టులో జరిమానాలు, శిక్షలు వేయించామన్నారు. మోటారు వేహికల్ కేసులకు సంబంధించి ద్విచక్రవాహనాలు, కారులు, ఆటోలపై మొత్తం 12,207 కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. అత్యాధునికత డ్రోన్ ద్వారా 127 ఆపరేషన్లు చేసినట్లు వివరించారు. తిరుపతిలోని పార్కుల్లో 16,979 మంది వృద్ధులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 66 గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చిన్నపిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు. 463 హెూమ్ స్టేల తనిఖీ, జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సర్చ్ నిర్వహించి 1,100 ఇండ్లను తనిఖీ చేశామన్నారు. సరైన పత్రాలు లేని 60 వాహనాలు సీజ్ చేశామన్నారు. వాహనాలపై అనధికారిక స్టిక్కర్లు తొలగించామన్నారు. కొత్తగా 42 సి.సి కెమరాలు అమర్చామని, 10,164 శక్తి యాప్‌ను క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా డౌన్లోడ్ చేయడం జరిగిదన్నారు. సైబర్ క్రైమ్, లోన్ యాప్స్, హెల్మెట్ ధారణ, రహదారి భద్రత నియమాలు, కొత్త క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన అయినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు

ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

అన్నదాన కార్యక్రమంలో పసుపులేటి హరి ప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, రాజా రెడ్డి, వెంకటేశ్వర రావు, హరిశంకర్, అనిల్ రాయల్, ఉమాదాల వెంకటేష్, అన్నారెడ్డి యువరాజ్, కెఎంకె లోకేష్, దినేష్ జైన్, సానె శ్రీనివాస్, నీలాద్రి, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, డాక్టర్ వనజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం పుత్తూరు, అంబేద్కర్ సర్కిల్ వద్ద జనసేన నేతల ఆధ్వర్యంలో ప్రజలకు స్వీట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు టౌన్ జనసేన ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, పుత్తూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ గోపినాయుడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ:పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బస్టాండ్ ఆవరణలో మండల జనసేన అధ్యక్షుడు భాష, కోటపాలెం సర్పంచ్ హరిప్రసాద్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండల అధ్యక్షులు కిరణ్ రామిరెడ్డి ఆధ్వర్యంలో వాడవాడలా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పాపానాయుడుపేటలో రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.మునికుమార్ రాయల్, పి.వంశీకృష్ణ, సి.వినోద్, ఎస్.వరదరాజులు, ఎం.భానుచంద్ర, డి.శ్రీనివాసులు, బి. సురేంద్ర, ఎస్.చంద్ర, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ అంకాళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం సభ్యులు మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో భారీ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాయికిరణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కేవీబీపురం: పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని రాయపేడు మోడల్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం,మూర్తి నాగారు, స్థానిక సర్పంచ్ పసుపుల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: స్థానిక కొర్లగుంట పెద్ద బావి సెంటర్లోని మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ ప్రైమరీ స్కూల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసేన రాష్ట్ర మహిళా నాయకురాలు ఆకేపాటి సుభాషిణి పాఠశాలకు 20వేల రూపాయల విలువైన 20 కుర్చీలను విరాళంగా అందజేశారు.

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జనసైనికులు, అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, చిరంజీవి, గరికపాటి చంద్ర, మహేష్, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 44 మందికి 29 లక్షల 17 వేల 92 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే సునీల్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 8 కోట్ల రూపాయలను సీఎం సహాయ నిధి ద్వారా తీసుకువచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, బిల్లు చెంచురామయ్య, రఫీం, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొనకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త పొనక శివ కుమార్ రెడ్డి నివాసంలో మంగళవారం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ జన్మదిన వేడుకలను పలువురు అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన మాట్లాడుతూ ఎల్లవేళలా గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదరాభిమానాలు చూపించే అమ్మలాంటి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదండ రామయ్య, ముని, ఇమ్రాన్, చిన్న, సాయి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

4న గొల్లపల్లి పిహెచ్‌సిలో కేన్సర్ పరీక్షలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తేదీ గురువారం పుత్తూరు మండలం, గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పింక్ బస్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఎం. ప్రదీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు చేశారు. ఈ క్యాంపులో బిపి, షుగర్ టెస్టులు, వివిధ రకాల కేన్సర్ పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు.

తాగు నీటి సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి - వాకాడు:వాకాడు మండలం, దుగరాజపట్నం పంచాయతీ, కొత్తూరు గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఆర్డబ్ల్యుఎస్ అధికారి కోసం విచారించగా ఆయన విధులకు రాలేదని సిబ్బంది చెప్పారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఆ అధికారి మా గ్రామానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి సమర్పించారు. తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. రోజుల తరబడి తాగు నీరు రాకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. తహశీల్దార్ స్పందిస్తూ తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): ద్విచక్ర వాహనా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తొట్టంబేడు మండల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ సూచించారు. మండలంలోని పూడి పంచాయతీ పరిధిలో మంగళవారం సాయంత్రం వాహనాల విస్తృత తనిఖీ చేపట్టారు.

సమతుల్య ఎరువులు వాడండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సమతుల్య ఎరువులు వాడితే పంటలో మంచి దిగుబడి పొంద వచ్చని, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ జిల్లా ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామ కృష్ణారావు తెలిపారు. వడమాలపేట మండలం, పత్తి పుత్తూరు, చింత కాలువ గ్రామాలలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం,(డాట్ సెంటర్) కోఆర్డినేటర్ అండ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.రామకృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి, వడమాల పేట, విజయ్ కుమార్,రైతు సేవా కేంద్రం, నగరం, పత్తి పుత్తూరు వి.ఎ.ఎ. శ్రీ వాణి, రైతులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ కోర్ ఆర్డినేటర్ డా. ఎ రామకృష్ణారావు మాట్లాడుతూ పత్తిపుత్తూరు, చింత కాలువ గ్రామాల్లో ఎక్కువగా రైతులు వరి సాగు చేస్తున్నారని, యూరియా సిఫార్సు చేసిన మోతాదులో వాడాలని తెలిపారు. పంటకు పురుగులు, తెగుళు ఆశించడంతో దిగుబడి తగ్గిపోతోం దన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని ఎరువులు వాడాలని తెలిపారు. వరిలో ఆశించే వివిధ రకాల తెగుళ్లక నివారణ గురించి వివరించారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు, పచ్చి రొట్టె పంటలు, పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి ఏ.విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీ.ఎం. కిసాన్, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు.పుత్తూరు ఉపసహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీదేవి మాట్లాడుతూ రబీ సాగు గురించి, ఆధునిక పంటల గురించి వివరించారు.

వైయస్సార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా బి.ఎన్ కండ్రిగ మండలంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు, నాయకులు నివాళులు అర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం, క్రియశీలక కార్యదర్శి గోపాల్ రెడ్డి, ఆర్‌టిఐ విభాగం రవి రెడ్డి, దేవదాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్ సంఘ అధ్యక్షులు ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన మంచి పనుల గురించి నాయకులతో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు మండల వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, శాంతినగర్ సమీపంలోని వైయస్సార్ విగ్రహానికి వైసీపీ నాయకులు మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు ,కోడూరు మీరా రెడ్డి ,కల్పలత,సుభాన్,పూర్ణ,రాజేష్,సుజనా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం) తిరుపతి రూరల్ మండలం చిగురువాడ గ్రామ పంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాలనీ సర్కిల్లో మంగళవారం వైయస్ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొత్తపాటి ఈశ్వర్ రెడ్డి, లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ యశోద, మాజీ వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, ధరణి కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మోహన్ రామి రెడ్డి,వినోద్, శ్రీనివాసులు, కే. కృష్ణంరాజు, లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:తుడా ఆఫీస్ వైఎస్సార్ సర్కిల్ వద్ద వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి టీటీడీ మాజీ చైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, నగర అధ్యక్షులు మల్లం రవిచంద్ర రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఏర్పేడు :వాడవాడలా వైయస్సార్ అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వైయస్సార్‌కు నివాళులర్పించి, నినాదాలు చేశారు. ఏర్పేడు మండలంలోని ఏర్పేడు, ఎండీ పుత్తూరు, కొత్త వీరాపురం, వికృతమాల, టిఎంవీ కండ్రిగ తదితర గ్రామాలలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు కోనాటి రమణయ్య యాదవ్, గున్నేరి కిషోర్ రెడ్డి, సర్పంచ్ నల్ల పాలెం శివయ్య, వైస్ ఎంపీపీలు జనార్దన్ రెడ్డి, జమ్మల శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ మోహన ప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కెవిబిపురం: దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం తిరుపతి జిల్లా, కేవీబీ పురం మండలంలో వైసిపి మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్, వైస్ ఎంపీపీ శీను యాదవ్, సర్పంచ్‌ల సంగం అధ్యక్షుడు రాము లాల్, బాబు యాదవ్, మణికంఠ, అయ్యప్ప, గిరి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : పేదల పక్షపాతిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుగాంచారని వైసీపీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షులు వి. హరిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం యస్వీయు ప్రధాన ద్వారం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరిచిపోరని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు చిట్టిబాబు అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళి, చంద్రగిరి నియోజకవర్గ బాధ్యులు ఐరాల లోకేష్, సుప్రజ, జ్యోతీశ్వర్ నాయక్, కృష్ణమూర్తి, షేక్ ఫయాజ్, సలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పుత్తూరు, పున్నమి సర్కిల్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి ఆర్ కె రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్‌లు శంకర్, జయ ప్రకాష్, ఎంపీపీ మునివేలమ్మ, వైస్ ఎంపీపీ మునస్వామి రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వాకాడు :వాకాడు మండలంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి పేదల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, వైసిపి మండలాధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తడ: సూళ్లూరుపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం పరిశీలకులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు, తడ మండలం అధ్యక్షులు, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం ఆధ్వర్యంలో మంగళవారం వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఎస్ .ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ .వి .వెటర్నరీ యూనివర్సిటీఎం దివంగత నేత డాక్టర్ .వైయస్. రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి మనీ, జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి ,విద్యార్థి విభాగం నేతలు మోహన్ రెడ్డి ,వెంకటేష్, ధర్మేంద్ర ,కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్: తిరుపతి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మంగళవారం సాంకేతికత ద్వారా విద్యావ్యవస్థ సశక్తీకరణం, శిక్షాక్షేత్రంలో నూతన సాంకేతిక విధానాలు ఆవిష్కరణలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సర్ ప్రొ.రాణీ సదాశివమూర్తి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల, రిజిస్ట్రార్ కడియం వెంకటనారాయణరావు, కార్యక్రమ కన్వీనర్, ఫినాన్స్ ఆఫీసర్ ఇన్చార్జ్ ప్రొ.రాధా గోవింద త్రిపాఠి, సభాసంచాలకులు ప్రొ.కె.కాదాంబిని తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు మొదటి పౌష్టికాహారం

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): తల్లిపాలే బిడ్డకు మొదటి పౌష్టికాహారమని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు. చంద్రగిరి పట్టణంలో డాక్టర్ యుగంధర్ అధ్యక్షతన పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు వీడ్కోలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆగస్టు నెలలో పదవీ విరమణ పొందిన ఐదు మంది పోలీసు అధికారులు, సిబ్బందిని స్థానిక పోలీస్ అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎస్.కె. మూర్తి ఎస్.ఐ తిరుపతి రూరల్ పిఎస్, డి.బి. రాజు ఏఎస్.ఐ, పుత్తూరు పిఎస్, కె.రవి, ఏ.ఆర్.ఎస్.ఐ, డి.ఎ.ఆర్, వి.ఆర్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వెస్ట్ పి.ఎస్, ఈ. నిర్మల, డబ్ల్యు.పి.సి వెస్ట్ పి.ఎస్ ఆగస్టు 31న పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ అందరూ దాదాపు 42 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు పోలీస్ శాఖలకు అందించారని, మిమ్మల్ని సన్మానించుకోవడం ప్రత్యేకమైన అనుభూతి అని, పోలీస్ శాఖకు, మీ కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె. వెంకట్రావు, శ్రీనివాసరావు, ఆర్.ఐ రమణారెడ్డి, ఆర్ ఎస్ ఐ ఎం. నదియా, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - క్యాంపస్ :యస్వీయులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్నబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, వెటర్నరీ యూనియన్ కార్యదర్శి బి.మునిరాజు, ఉపాధ్యక్షులు గంగయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. వినో కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్కాస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయాలని గుర్తింపు కార్డును మంజూరు చేయాలని కోరారు. వీరికి నాలుగు సంవత్సరాల నుంచి జీతాలు పెరగడం లేదని, సంక్షేమ పథకాలు వర్తింప చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ యూనివర్సిటీ యూనియన్ నాయకులు సుభాన్, నందకిషోర్, బాబు, మురళి నాయుడు, గురు కుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నర్సులను వేధిస్తున్న ఎస్ఎస్
అపోలో హోమ్ నర్సింగ్‌పై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: వేతనాలు ఇవ్వకుండా నర్సులను వేధిస్తున్న ఎస్ఎస్ అపోలో హోమ్, ఓం నర్సింగ్ కేర్ మెడికల్ సర్వీస్ వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి, భవానీనగర్ సర్కిల్ సాయిరాం వీధిలోని ఎస్ఎస్ అపోలో హోమ్ నర్సింగ్ కేర్, మెడికల్ సర్వీసెస్ అనే సంస్థను ఏర్పాటు చేసుకుని, నర్సులను తీవ్రమైన దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. అనారోగ్యంతో ఇళ్లవద్దే వైద్య సేవలు అందుకుంటున్నవారు నెలకు 30 వేల నుండి 50 వేల వరకు చెల్లిస్తున్నారన్నారు. దీనిని అవకాశంగా చేసుకుని తిరుపతిలో ఏర్పడిన ఎస్ఎస్ అపోలో హోమ్ నర్సింగ్ కేర్, మెడికల్ సర్వీసెస్ సంస్థవారు నర్సింగ్ చదివిన వారిని ఉద్యోగం ఇస్తామని చెప్పి, 24 గంటలు సేవలు చేయించుకుని, పదివేలు కూడా జీతం ఇవ్వడం లేదని తెలిపారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని బెదిరిస్తున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి మండలం, తిమ్మవరం హరిజన వాడకు చెంది జి.పుష్ప అనే నర్సును ఉద్యోగంలో చేర్చుకుని, రెండు నెలలు పని చేయించుకుని, జీతం అడిగితే ఇవ్వకుండా దుర్భాషలాడుతున్నారు. నీకు దిక్కు ఉన్న వారికి చెప్పుకోమని బెదిరించారన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులు అడిగినా లెక్క చేయని పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి హోమ్ నర్సింగ్ కేర్ సంస్థలకు ఎవరు అనుమతులు ఇస్తున్నారో తెలియడం లేదన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. కలెక్టర్ ఇటువంటి సంస్థపై చర్య తీసుకోవాలని, జి.పుష్పకు పని చేసిన జీతం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

గంగిరెడ్డి కాలనీ పేదలకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంగిరెడ్డి కాలనీ నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని తిరుపతి ఆర్డిఓ హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద గంగిరెడ్డుల కాలనీ నిరుపేదలు తమకు న్యాయం చేయాలంటూ రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని కాపురాలు ఉన్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయక పోతే పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం తిరుపతి ఆర్డిఓ నిరసన దీక్ష శిబిరానికి విచ్చేసి శిబిరంలో ఉన్న పేదలతో మాట్లాడుతూ మీ సమస్య న్యాయమైన సమస్యని ఈ సమస్య పరిష్కారం కోసం మా పై అధికారులతో మాట్లాడి మీ అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో నిరసన దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జె విశ్వనాథ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తిరుపతి ఎమ్మెల్యేగా తాను గెలుపొందడంలో నాయి బ్రాహ్మణులు ఎంతో సహకరించారని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులు అందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఉంటే మీ సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నాయి బ్రాహ్మణులకు ఏ సమస్య ఉన్న పరిష్కరించే దిశగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని రుద్రకోటి సదాశివం చెప్పారు. ఏపీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ సిబ్యాల సుధాకర్ మాట్లాడుతూ తిరుపతిలో నాయి బ్రాహ్మణ కార్యవర్గ ఎన్నికకు పోలింగ్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన నగర అధ్యక్షులు సహదేవ జయకుమార్ మాట్లాడుతూ తిరుపతిలో నాయి బ్రాహ్మణులందరికీ కలుపుకొని కార్యక్రమాలను మొదలు పెడతామన్నారు. కార్పొరేటర్ అన్నా అనిత మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ఒక శక్తిగా ఎదిగినప్పుడే రాజకీయంగా మనకు ఒక గుర్తింపు వస్తుందని చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల చేత రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ప్రమాణ స్వీకారం చేయించారు.

2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ నోటిఫికేషన్

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అందించే మాస్టర్ ఆఫ్ కామర్స్, ఎం.ఏ. తెలుగు, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (సంగీతం) డిప్లొమా ఇన్ మ్యూజిక్ (సంకీర్తన, వర్ణం, అన్నమయ్య అంతరంగం)లో ప్రవేశానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయని దూరవిద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎమ్.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారం, అర్హత, ఫీజు నిర్మాణం, కోర్సు వివరాలు మొదలైనవి యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల సమర్పణకు చివరి 30 అని, స్పాట్ అడ్మిషన్ల కోసం చివరి తేదీ అక్టోబర్ 15 అని తెలిపారు. వివరాలకు 0877-2284524, 8121787415 నంబర్లను సంప్రదించాలన్నారు.

క్రైం న్యూస్

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ల చోరీల కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని రూరల్ సీఐ కిషోర్ బాబు తెలిపారు. మంగళవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుడూ గూడూరు మండలం, బాలాయపల్లి, డక్కిలి, చిల్లకూరు తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైర్లను అపహరించుకు వెళ్లిన కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. ఓజిలి మండలం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన చిన్నబ్బయ్య, పోలయ్య అనే ఇద్దరు నిందితులు డివిజన్లోని పలు ప్రాంతాలలో గల ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైరును అపహరించుకు వెళుతుంటారన్నారు. వీరిపై పలు కేసులు నమోదు కావడంతో సోమవారం మండలంలోని కందలి గ్రామ సమీపంలో వీరిద్దరు అనుమానస్పదంగా సంచరిస్తుండడంతో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వీరి నుంచి గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 కేసులకు సంబంధించి 65 కేజీల, బాలాయ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులకు సంబంధించి 70 కేజీల రాగి వైర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బంది బాలకృ ష్ణయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాసులు, విష్ణుకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టాటా సుమో ఢీ.. వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -ఏర్పేడు : మడిబాక గ్రామానికి చెందిన గెంజి భాస్కర్ యాదవ్ తిరుపతికి వెళుతుండగా, ఎండి పుత్తూరులోని వైయస్సార్ విగ్రహం వద్ద మూలస్థానమ్మ గుడికి వెళుతున్న టాటా సుమో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భాస్కర్ యాదవ్‌కు తీవ్రగాయాల య్యాయి. సమాచారం అందుకున్న ఏర్పేడు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి, టాటా సుమోను పోలీస్ స్టేషన్‌కి తరలించారు. క్షతగాత్రుడుని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: ప్రతి నెల మొదటి మంగళవారము జరిగే ఆశ కార్యకర్తల సమీక్ష సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుచ్చినాయుడు కండ్రిగలో వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశులు, నోడల్ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆశా కార్యకర్తల విధి విధానాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

గణనాధుడి సన్నిధిలో అన్నదానం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : వినాయక చవితి వేడుకల్లో భాగంగా 7వ రోజు మంగళవారం అలిపిరి మారుతి నగర్ గరుడ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చెన్నారెడ్డి కాలనీ, మారుతి నగర్‌లో జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జేబీ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చిన్న, నాగరాజ్, నరేంద్రబాబు, విజయ్, వెంకటేష్, రాజా, మహేష్, డి.వెంకటేష్, శివ, వేలు, డి.శ్రీను, నరేష్, కేతన్, వాసు, ఈ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి రామచంద్ర పురం (చంద్రగిరి): భవిష్యత్తుకు ఆధార భూతమైన కంప్యూటింగ్ రంగంలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంబియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామ్‌రావ్, ప్రతిష్టాత్మక అంతర్జాతీయ, జాతీయ ప్రముఖ కంప్యూటర్ నిపుణులు అన్నారు. ఆధునిక కంప్యూటింగ్ సాంకేతికతలపై ఎంబీయూలో రెండు రోజుల ఇఇ అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్‌లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయంలోనో డేటా సైన్స్ విభాగం, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ ఆధ్వర్యంలో, 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్‌ను దాసరి ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంబీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామ్‌రావ్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ అవిరేని శ్రీనివాసులు, ఇతర విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

వసంత కుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ :యస్వీయు ఫార్మ సూటికల్ విభాగంలో అకాడమీ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న వసంత కుమార్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మాసూటికల్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. "న్యూ అనలైటికల్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ సార్టాన్స్ ఇన్ బల్క్ అండ్ ఫార్ములేషన్ బై యువి విజిబుల్ ఆర్పి - హెచ్పిఎల్సి అండ్ ఇంప్యురిటి ప్రొఫైల్ స్టడీస్ బై ఎల్సి ఎంఎస్ / ఎంఎస్" అనే అంశంపై పరిశోధనా గ్రంధాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఈయన పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్వీయూ ఆచార్యులు, పరిశోధకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

రామచంద్రారెడ్డి మృతి బాధాకరం


రామచంద్రారెడ్డి(ఫైల్)

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధి, రెడ్డివారిపల్లి పంచాయతీ, దిగువ రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన మాజీ విలేఖరి, గోవిందధామం స్థలదాత సి.రామచంద్రారెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.: 97 / 2025
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున బ్రాంచ్ మేనేజరు వెంకటగిరి బ్రాంచ్-II (ఇంతకుమునుపు ఆంధ్రాబ్యాంక్) ...వాది
వర్సెస్
1.బత్తల పెంచలయ్య, తండ్రి నరసింహులు, రాణిపేట, నక్కాకాంప్లెక్స్, వెంకటగిరి, తిరుపతి జిల్లా.
2. యన్. రవిచంద్ర, తండ్రి వెంకటయ్య, రాణిపేట, నక్కాకాంప్లెక్స్, వెంకటగిరి, తిరుపతి జిల్లా.
...ప్రతివాదులు
ప్రకటన
పై కోర్టులో వాదికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం నీపై బ్యాంకు వారు దావా వేసియున్నారు. పై దావా మీ హాజరు నిమిత్తం తేది: 19.09.2025న వాయిదా వేయబడి యున్నది. ఆ దినము మీరు లేక మీ తరపున అడ్వకేట్ గాని ఉదయం 10:30 ని॥ల నుండి పై కోర్టులో హాజరు కావలెను. అట్లు తప్పిన యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడును.
ఇట్లు
బి.మురళికృష్ణ,
న్యాయవాది, వెంకటగిరి
సెల్: 9440773019

వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో ::వెంకటగిరి
O.S.No.: 15 / 2024
1. కొర్రపాటి గోపాల్ నాయుడు ...వాది
ఎదిరి
1. వడ్లపూడి మోహన్, తండ్రి ఈశ్వరయ్య, వయస్సు 50 సం॥, లింగాపురం గ్రామం, ఓజిలి మండలం, తిరుపతి జిల్లా. ...ప్రతివాది
నోటీసు
పైన తెలిపిన కేసులో మీ యొక్క హాజరు నిమిత్తం పైన తెలిపిన కోర్టులో తేది 03.10.2025న వాయిదా వేసియున్నారు. సదరు తేదినాడు మీరు ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపవలెయును. అట్లు మీరు హాజరు గానీ పక్షములో మీ పరోక్షమున తీర్మానించబడును.
స్థలము: వెంకటగిరి,
తేది: 03.09.2025
ఇట్లు
సి.వి.వి. సాయి వరప్రసాద్, B.A., B.L.,
ఎ.హేమగాంధీ, B.A., B.L.,
టి.వాసుదేవరెడ్డి, B.A., B.L.,
వి.లావణ్యారెడ్డి, B.Com., M.L.,
అడ్వకేట్స్, వెంకటగిరి, సెల్: 9440567849

In the Court of the Xth Additional District Judge: Tirupati
O.S.No. 228/2017
N.Poonnuswamy ...Plaintiff
V/s
N.Ramanadham and Others ...Defendants
NOTICE TO THE DEFENDANT NO.23
D23) N.Saraswathi W/o N.Balu Modaliar, Bugga Street, Renigunta Village and Post and Mandal, Tirupati District.
Please take Notice that the above Suit is posted to Dated 12.09.2025 for your appearance before the above said Hon'ble Court at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any failing which the matter will be decided in your absence as exparte.
Hearing Date: 12.09.2025
B.RAJENDRUDU
Advocate, Tirupati.